## ఆల్మట్టి ఎత్తు పెంపుపై

# శాసనసభలో నిలదీస్తాం

**హనుమాన్‌జంక్షన్, న్యూస్‌టుడే:** ఆల్మట్టి ఎత్తు పెంపు వ్యవహారంలో ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరిని త్వరలో నిర్వహించే శాసనసభ సమావేశాల్లో నిలదీస్తామని కృష్ణా జిల్లా తెదేపా అధ్యక్షుడు, మైలవరం శాసనసభ్యులు దేవినేని ఉమా మహేశ్వరరావు హెచ్చరించారు. ఈ విషయంలో ప్రభుత్వ వైఖరికి నిరసనగా ఆదివారం హనుమాన్‌జంక్షన్‌లో ఐదో నెంబరు జాతీయ రహదారిపై తెలుగు రైతు ఆధ్వర్యంలో రాస్తారోకో, ఒక రోజు నిరసన దీక్ష నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా ఉమా మాట్లాడుతూ కర్ణాటక, మహారాష్ట్ర ప్రభుత్వాలు అక్రమ ప్రాజెక్టుల్ని సక్రమమేనవని నిరూపించే ప్రయత్నాలు చేస్తున్నాయని ఆరోపించారు. వీటిని అడ్డుకోకపోతే రాష్ట్ర రైతాంగ ప్రయోజనాలకు విఘాతం ఏర్పడుతుందన్నారు. ఆల్మట్టి **(మిగతా 2లో)**



జంక్షన్‌లో జాతీయ రహదారిపై రాస్తారోకో చేస్తున్న తెదేపా నాయకులు